## ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి అభినందనలు



ఎమ్మెల్యే సునీతారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీఆర్టీయూ నేతలు

నర్సాపూర్, డిసెంబర్ 17 : ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని పీఆర్టీయూ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిసి, అభినందనలు తెలిపారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సామ్యానాయక్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్‌కే చందర్, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు స్వరూపారాణి, జిల్లా కార్యదర్శులు ధన్‌సింగ్, ప్రసన్నకుమార్, రమేశ్, సత్యనారాయణ, మండలశాఖల బాధ్యులు వెంకటస్వామి, శ్రీనివాస్, భీమ్లా, పంతులు, ఇంతియాజ్, జేత్యా, రాజు, రెగన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర ఆలయాభివృద్ధికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న దంపతులు

రామాయంపేట, డిసెంబర్ 17 : మున్సిపాలిటీలోని వేంకటేశ్వర ఆలయాభివృద్ధికి పట్టణానికి చెందిన దాతలు రూ.1,51002 (లక్షా యాభై ఒక వేయి రెండు రూపాయలు) విరాళాన్ని ఆదివారం అందజేశారు. వేంకటేశ్వర ఆలయంలో దాతలు మురికి లావణ్య, శరభయ్య, మురికి ప్రత్యూష, అన్వేశ్ తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఆలయాభివృద్ధికి భక్తులు సహకరించాలని వారు కోరారు.

## అయోధ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 17 : ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఈ నెల 22న శ్రీరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈ సందర్భంగా అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలను ఆదివారం జిల్లా కేంద్రంలోని కొదండ రామాలయంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య ఆలయ అక్షింతలను జనవరి 1 నుంచి 15 వరకు జిల్లాలోని ప్రతి గడపకూ అందజేస్తామని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ తెలిపారు. పూజా కార్యక్రమంలో నాయకులు రామచందర్, మల్లేశం, అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

## కోయ్యగుట్ట మల్లన్నకు పూజలు

మెదక్ రూరల్, డిసెంబర్ 17 : మెదక్ మండలంలోని మంబోజిపల్లి శివారులో కోయ్యగుట్టపై కొలువుదీరిన మల్లికార్జునస్వామి ఆలయం భక్తులతో సందడిగా మారింది. సత్యేడు వారంలో మొదటిరోజు అదివారం పూజరి మల్లన్న ఆధ్వర్యంలో భక్తులు మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు, మంగళహారతులతో బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు గంగరేగు చెట్టు కింద పట్నం వేయగా, భక్తులు బోనం వండి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించారు.

## రాందాస్‌గూడలో నల్లపోచమ్మకు బోనాలు

చిలిపిచెడ్, డిసెంబర్ 17 : మండలంలోని రాందాస్‌గూడ గ్రామంలో నల్లపోచమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు నిర్వహించారు. ఆదివారం రాందాస్‌గూడ గ్రామంలో గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు బోనాలతో గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించి, అమ్మవారికి సమర్పించారు.



రామాయంపేటలో 2కే రన్ సైక్లింగ్ క్రీడా పోటీ



రామాయంపేటలో సైక్లింగ్ క్రీడాకారులతో మాట్లాడుతున్న నిషా అగర్వాల్

# క్రీడల్లో రాణించాలి

- ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- విద్యార్థులు సైక్లింగ్‌లో రాణించాలి
- జాతీయ స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ నిషా అగర్వాల్

రామాయంపేట/ మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 17 : విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడాలని, క్రీడాపోటీల్లో పాల్గొని రాణించాలని జాతీయ స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ నిషా అగర్వాల్ సూచించారు. సైక్లింగ్ క్రీడతో శారీరక దృఢత్వంతోపాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తే పేరు, ప్రతిష్ఠలు దక్కుతాయన్నారు. ఆదివారం రామాయంపేట పట్టణం పట్టణంలోని ధర్మారం చౌరస్తా వద్ద సైక్లింగ్ 2కే రన్ పోటీలను నిషా అగర్వాల్ ప్రారంభించారు. అనంతరం రామాయంపేటలోని స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడారు. రామాయంపేట విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. సైక్లింగ్ క్రీడతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. క్రీడాకారుల ప్రతిభను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలని కోచ్ యాదగిరికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు, సైక్లింగ్ జాతీయస్థాయి క్రీడాకారుడు దండు యాదగిరి తదితరులు ఉన్నారు.


### కరాటేలో ప్రతిభ చూపిన బాలికలు

మెదక్ పట్టణంలో రెంజుకి షోటోకాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ కరాటే పోటీల్లో మెదక్, హవేళీఘనపూర్, వెల్దుర్తి మండలాలకు చెందిన బాలికలు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా బాలికలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రవి, మెహరాబేగం, సంతోష్‌కుమార్, సీతారాం, సిద్ధిరాములు, రేఖ అభినందించారు. పోటీల్లో కరాటే శిక్షకులు మహేశ్‌కుమార్, సాయికుమార్, స్వప్న పాల్గొన్నారు.



మెదక్ మున్సిపాలిటీ : కరాటే పోటీల్లో పతకాలు సాధించిన బాలికలు

# బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



కంతారెడ్డి తిరుపతిరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

నిజాంపేట, డిసెంబర్ 17 : మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బీఆర్‌ఎస్ మెదక్ జిల్లా ఇన్‌చార్జి కంతారెడ్డి తిరుపతిరెడ్డి సోదరుడు బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల 8న అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదివారం కల్వకుంటకు విచ్చేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ సిద్ధిరాములు, బీఆర్‌ఎస్ నాయకుడు గాలి అనిల్‌కుమార్, మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ గేమ్‌సింగ్, తిరుమల ఆలయ కమిటీ చైర్మన్ మహేశ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, నగేశ్, దయాకర్, వెంకటస్వామిగౌడ్, నరేందర్, నారాగౌడ్, వెంకట్‌గౌడ్, పెంటయ్య, సిద్ధిరాములు, మహిపాల్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## అధైర్య పడొద్దు.. నేనున్నా

- మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

రేగోడ్, డిసెంబర్ 17 : మండలంలోని సిందోల్‌లో బీఆర్‌ఎస్ నాయకులతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు, ఓటమి సహజమని, కార్యకర్తలు అధై ర్యపడొద్దు.. నేనున్నానని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఉప సర్పంచ్ మచ్చురి కృష్ణ, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజేందర్‌రెడ్డి, వార్డు సభ్యుడు సంతోష్ రావు, నాయకులు సిద్ధిరామయ్య, రమేశ్ ఉన్నారు.



సిందోల్‌లో బీఆర్‌ఎస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

## నేడు సర్వసభ్య సమావేశం

చిన్నశంకరంపేట, డిసెంబర్ 17 : మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 2గంటలకు ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లతోపాటు అధికారులు హాజరుకావాలన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

చేగుంట, డిసెంబర్ 17 : చేగుంటలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో పెన్షనర్ దినోత్సవం సందర్భంగా ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు కరణం నర్సింహులు, కాంశెట్టి రాములు, వరంటి నాగరాజును సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు సూర్యప్రకాశ్, మహిపాల్, పోచయ్య, మాణిక్యం, చక్రపాణి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## చాముండేశ్వరీకి పూజలు

చిలిపిచెడ్, డిసెంబర్ 17: చిట్కుల్ గ్రామ శివారులోని చాముండేశ్వరీ ఆలయంలో భక్తులు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు ఆలయ సమీపంలోని మంజీరాలో స్నానాలు ఆచరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజారి ప్రభాకరశర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.

# బ్రెయిన్ ట్యూమర్లకు భయపడొద్దు




మెదక్ పట్టణంలో మాట్లాడుతున్న యశోద దవాఖాన న్యూరో సర్జన్ డాక్టర్ కేఎస్ కిరణ్

మెదక్ అర్బన్, డిసెంబర్ 17 : బ్రెయిన్ ట్యూమర్లకు భయపడొద్దని, ఇప్పుడు అత్యాధునిక టెక్నాలజీతో శస్త్ర చికిత్స చేస్తున్నాని యశోద దవాఖాన సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కేఎస్ కిరణ్ తెలిపారు. మెదక్ పట్టణంలోని పల్స్ దవఖానాలో బ్రెయిన్ ట్యూమర్లు ఎలా ఏర్పడుతాయి? ఎలా తొలిగించాలి? అనే అంశంపై ఆదివారం అవగాహన సమావేశం నిర్వహించారు. మెదక్ పట్టణానికి చెందిన కామటి కిషన్ రెండు నెలలుగా తరచు తలనొప్పి వస్తుండడం తో కుటుంబ సభ్యులు వెంటనే పల్స్ దవాఖానకు తరలించారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానకు తీసుకురాగా సీటి యాంజియో స్కాన్ నిర్వహించగా, ఎంసీఏ అన్యూరిజం(రక్తనాళానికి సంబంధించిన)తో కిషన్ బాధపడుతున్నట్లుగా గుర్తించారు. ఈ విషయాన్ని కుటుంబీలకు తెలియచేసి, ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ టెక్నాలజీతో ఆపరేషన్ నిర్వహించారు. ఇంట్రా ఆర్టిరియల్ మిలినోమ్‌తో కచ్చితమైన ఫలితాన్ని రాబట్టారు. మెదడుకు రక్త సరఫరా సాధారణ స్థితికి రావడంతో కిషన్ పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు. బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్లు న్యూరో సర్జన్లకు ఛాలెంజింగ్ అని, అపరేషన్ తర్వాత పేషేంట్ పూర్వస్థితికి రావడానికి చాలా కృషి చేయాలన్నారు. సమావేశంలో యశోద దవాఖాన అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.

NT-314474

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.